# భారత్ కు శ్రీ లంక ప్రధాన మంత్రి వర్కింగ్ విజిట్

ఏప్రిల్ 26, 2017

1. ఏప్రిల్ 25-29, 2017 లలో భారత్ కు వర్కింగ్ విజిట్ పై వేంచేసి వున్న శ్రీ లంక ప్రధాన మంత్రి, హిస్ ఎక్సెలెంసి Mr రానీల్ విక్రమసింఘే, ఈ రోజు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది తో సమావేశమయ్యారు. ఇద్దరు నేతలు పలు ద్వైపాక్షిక అంశాలు మరియు పరస్పర ప్రయోజనం కలిగిన అంశాలను చర్చించారు. శ్రీ లంక ప్రధాన మంత్రి గౌరవార్ధం ప్రధాన మంత్రి మధ్యాహ్న భోజన విందు ఏర్పాటు చేసారు.
2. విదేశీ వ్యవహారాల మంత్రి, గృహ మంత్రి, రవాణా రోడ్డు మరియు రహదారుల మంత్రి పర్యటనలో వున్న నేతను మర్యాదపూర్వకంగా కలిసారు.
3. గత రెండు సంవత్సరాలు మరియు అంతక్రితం నుండి రెండు దేశాల మధ్య అనగా, మార్చ్ 2015 లో ప్రధాన మంత్రి శ్రీ లంకకు చేసిన పర్యటన మరియు శ్రీ లంక రాష్ట్రపతి మరియు ప్రధాన మంత్రి భారత్ కు ఫిబ్రవరి 2015 నుండి చేసిన పర్యటన తో సహా, జరిగిన ఉన్నత స్థాయి రాకపోకలలో తీసుకున్న అనేక నిర్ణయాల అమలు యొక్క పురోగతిని సమీక్షించడానికి పర్యటనలో వున్న నేతతో భారత నేతృత్వం సాగించిన చర్చలు అవకాశం కల్పించాయి. రెండు దేశాల మధ్య చారిత్రాత్మకంగా వున్న దగ్గరి మరియు స్నేహపూర్వక బంధాలను మరింత బలపరచిన ఈ పర్యటనలలో తీసుకున నిర్ణయాల అమలు లోని పురోగతి పై ఇరు పక్షాలు సంతృప్తిని వ్యక్తం చేసాయి.
4. తమ పొరుగు దేశాలలో శ్రేయస్సును ప్రోత్సహించాలన్న భారత్ యొక్క నిబద్ధతను భారత పక్షం పునరుద్ఘాటించింది మరియు స్థిరమైన, శాంతియుతమైన మరియు శ్రేయోదాయకమైన శ్రీ లంక ను నిర్మించాలన్న శ్రీ లంక నేతల ఆశయం నిజం చేయడం లో భారత్ యొక్క నిరంతర మద్దతును నొక్కి వక్కాణించింది.
5. రాబోయే భవిష్యత్తులో ద్వైపాక్షిక ఆర్ధిక సహకారానికి ఎజెండా రూపురేఖలు ఇచ్చే “ఆర్ధిక ప్రాజెక్టులలో సహకారం” పై మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ సంతకం అవ్వడాన్ని నేతలు స్వాగతించారు. పరస్పరం లాభదాయకమైన ఈ ఎజెండా ను త్వరితగతిన అమలు చేయించే విషయంలో తమ నిబద్ధతను ఇరు పక్షాలు ప్రకటించారు.

6. ఆర్థిక మరియు సాంకేతిక సహకార అంగీకారం పై కొనసాగుతున్న చర్చలు త్వరగా పూర్తవాలని వారు ఆశ వ్యక్తం చేసారు.
7. గత నెలలో యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (UNHRC) లో శ్రీ లంక కొ-స్పాన్సర్ చేసిన "పునరుద్ధరణ, జవాబుదారీతనం మరియు శ్రీ లంక లో మానవాధికారాలు ప్రోత్సాహం" రెసల్యూషన్ ను భారత్ స్వాగతించిందన్న విషయాన్ని చెబుతూ, పునరుద్ధరణ అంశములో చేసిన సూచనలను నియమిత రెండు సంవత్సరాల వ్యవధిలో పూర్తి చేస్తారన్న ఆశను భారత నేతృత్వం వ్యక్తం చేసింది.
8. భారత జాలర్లను, ఎట్టి పరిస్థితులలో వారి పై ఎటువంటి బలప్రదర్శన చేయకుండా, మానవతా ధోరణితో వ్యవహరించడం ద్వారా నిరంతర సహకారం అందించాల్సిందిగా శ్రీ లంక ప్రభుత్వాన్ని భారత అధికారులు కోరారు. గత నెలలో కొలంబొ లో జరిగిన ఫిషరీస్ పై జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశాన్ని ఇరు పక్షాలు స్వాగతించాయి. భారత జాలర్లు సముద్ర లోతులలో చేపలు పట్టటానికి ప్రోత్సహించటం లో భారత్ తీసుకున్న చర్యలను కూడా భారత్ పక్షం శ్రీ లంక పక్షానికి వివరించింది.
9. రానున్న వేసాక్ సుదినం సందర్భంగా శ్రీ లంక లో పర్యటించవలసిందిగా ప్రధాన మంత్రి కి ఇచ్చిన ఆహ్వానాన్ని శ్రీ లంక ప్రధాన మంత్రి మరల అందించారు. ఈ విషయములో మరిన్ని వివరాలు రెండు ప్రభుత్వాలు చర్చించి ఖరారు చేస్తాయి.

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 26, 2017